చోరీ కేసులో ముగ్గురి అరెస్ట్

మంచిర్యాల అర్బన్, నవంబర్ 5: దొంగతనాలకు పాల్పడుతున్న ముగ్గురు వ్యక్తులను అరెస్ట్ చేసినట్లు మంచిర్యాల ఏసీపీ ఆర్.ప్రకాశ్ తెలిపారు. మంగళవారం ఆయన వివరాలు వెల్లడించారు. ఉదయం 8 గంటల ప్రాంతంలో మంచిర్యాలలోని ఐబీ చౌరస్తాలో తమ సిబ్బంది వాహనాల తనిఖీ చేస్తుండగా పోలీసులను చూసి ముగ్గురు పారిపోవడానికి ప్రయత్నించారన్నారు. వారిని పట్టుకొని విచారించగా నస్పూర్ ఫ్లడ్ కాలనీకి చెందిన ఫెరోజ్ అలీ, సయ్యద్ ఫరూక్, గంగాధర్ విఠల్ గైక్వాడ్ గా గుర్తించినట్లు తెలిపారు. వీరు మంచిర్యాల, నస్పూర్, ఆదిలాబాద్, మావల, లక్షెట్టిపేట, రామకృష్ణాపూర్, ధర్మపురి, మందమర్రి తదితర ప్రాంతాల్లో తాళం వేసి ఉన్న ఇండ్లల్లో దొంగతనాలకు పాల్పడినట్లు విచారణలో తేలిందన్నారు. వారి వద్ద నుంచి మూడు ద్విచక్ర వాహనాలు, 28 గ్రాముల బంగారు అభరణాలు, రాగి చెంబులు, గ్లాసులు, ప్లేట్లు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. వీరిపై గతంలో పలు కేసులు ఉన్నాయన్నారు. వారిని రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ సీఐ ప్రమోద్ రావు, ఎస్ఐ ముత్తె ప్రవీణ్ కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

రేషన్ బియ్యం పట్టివేత

మందమర్రి, నవంబర్ 5: మహారాష్ట్రకు అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యాన్ని టాస్క్‌ఫోర్స్ పోలీసులు పట్టుకున్నారు. మందమర్రి పోలీస్ స్టేషన్ పరిధిలోని విద్యానగర్ మేకల మండి ఏరియా నుంచి ట్రాలీని టాస్క్‌ఫోర్స్ సీఐ రాజ్‌కుమార్, ఎస్ఐ లచ్చన్న సిబ్బందితో కలిసి తనిఖీ చేసి రూ.21 వేల విలువైన ఏడు క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని పట్టుకున్నారు. మోటం రాజు అదుపులోకి తీసుకున్నట్లు టాస్క్‌ఫోర్స్ సీఐ రాజ్‌కుమార్ తెలిపారు.

దాడి కేసులో నలుగురి అరెస్ట్

కాగజ్‌నగర్, నవంబర్ 5: కాగజ్‌నగర్ మండలంలోని ఈస్గాం విలేజ్ నంబర్-5లో గత నెల 26న జరిగిన దాడిలో నిందితులైన నలుగురిని అరెస్టు చేసినట్లు కాగజ్‌నగర్ డీఎస్పీ రామానుజం, కాగజ్‌నగర్ రూరల్ సీఐ శ్రీనివాస్ మంగళవారం తెలిపారు. అనూప్ కుమార్, మృత్యుంజయ్, ధనుంజయ్, రాజేశ్ సర్కార్‌ను అరెస్ట్ చేసినట్లు తెలిపారు. పరారీలో ఉన్న వారిని కూడా అరెస్ట్ చేస్తామని వెల్లడించారు.

పీపీరావు ప్రాజెక్టులో పడి ఒకరి మృతి

ధర్మయ్య (ఫైల్)

కన్నెపల్లి, నవంబరు 5 : కన్నెపల్లి మండలం నాయకునిపేట పంచాయతీలోని బొగడగూడకు చెందిన బోర్ల ధర్మయ్య (49) పాల్వాయి పురుషోత్తమ రావు ప్రాజెక్టులో పడి ప్రమాదవశాత్తూ మృతి చెందాడు. కన్నెపల్లి ఎస్ఐ గంగారాం తెలిపిన వివరాల ప్రకారం 24 రోజుల క్రితం ధర్మయ్య ఇంటి నుంచి బయలుదేరి వెళ్లి తిరిగి రాలేదు. కుటుంబసభ్యులు చుట్టుపక్కల గ్రామాల్లో, బంధువుల ఇండ్లలో వెతికినా ఆచూకీ దొరకలేదు. సోమవారం ప్రాజెక్టు సమీపంలోని పత్తి చేనులో ఓ రైతుకు విడిచిన లుంగీ, చొక్కా, చెప్పులు కనబడడంతో వెంటనే కుటుంబీకులకు సమాచారం అందించారు. ధర్మయ్య కుమారుడు అక్కడికి వెళ్లి పోలీసులకు సమాచారం అందించాడు. మంగళవారం ఉదయం ఎస్ఐ గజ ఈతగాళ్లతో వచ్చి గాలించగా మృతదేహం కుళ్లిన స్థితిలో లభ్యమైంది. పూల కోసం వచ్చి ప్రమాదవశాత్తూ ప్రాజెక్టులో పడి మృతి చెంది ఉంటాడని ధర్మయ్య కుమారుడు సుధాకర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

పరిహారం అందజేత

వాంకిడి, నవంబర్ 5: మండలంలోని సవతి గ్రామంలోని అంతాపూర్‌కు చెందిన సిడం తను కు చెందిన లేగ దూడ 6 నెలల క్రితం చిరుత దాడిలో మృతి చెందింది. ధిత రైతుకు అటవీశాఖ అధికారులు మంగళవారం రూ.15 వేల నష్టపరిహారం చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎఫ్ఆర్వో గోవింద్ చంద్ సర్దార్, డీఆర్వో సరోజా రాణి, బీట్ అధికారి నాగేందర్ పాల్గొన్నారు.

డంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు

చెన్నూర్ టౌన్, నవంబర్ 5 : చెన్నూర్‌లో సీఐ రవీందర్ ఆధ్వర్యంలో మంగళవారం డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేశారు. మద్యం తాగి వాహనాలు నడిపిన వారిపై కేసులు నమోదు చేశారు. ధ్రువీకరణ పత్రాలు లేని పలు వాహనాలను సీజ్ చేశారు.

నేటితో ముగియనున్న పట్టభద్రుల ఓటరు నమోదు

బెల్లంపల్లి/తాండూర్/రెబ్బెన, నవంబర్ 5 : ఆదిలాబాద్-కరీంనగర్-నిజామాబాద్-మెదక్ ఉమ్మడి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదు పక్రియ ఈ నెల 6వ తేదీ బుధవారం సాయంత్రం 4గంటలతో ముగుస్తుందని బెల్లంపల్లి ఆర్డీవో హరికృష్ణ, తాండూర్, రెబ్బెన తహసీల్దార్లు ఇమ్రాన్ ఖాన్, రామ్మోహన్‌రావు వేర్వేరుగా ప్రకటనల్లో తెలిపారు. గతంలో ఓటు వేసినవారు కూడా ఇప్పుడు మళ్లీ కొత్తగా ఓటరు గా నమోదు చేసుకోవాల్సిందేనని తెలిపారు.డిగ్రీ ప్రొవిజనల్ సర్టిఫికెట్ జిరాక్స్, ఆధార్ జిరాక్స్, ఓటరు కార్డు జిరాక్స్, పాస్‌పోర్ట్ సైజ్ ఫోటో, మొబైల్ నంబర్‌తో దరఖాస్తు చేసుకోవాలని రెబ్బెన తెలిపారు.

ట్రస్మా రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్‌గా విష్ణువర్ధన్‌రావు

నస్పూర్, నవంబరు 5 : ప్రైవేట్ పాఠశాలల సంఘం ట్రస్మా రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్‌గా రాపోలు విష్ణువర్ధన్‌రావు నియమితులయ్యారు. ఈ నెల 4న హైదరాబాద్‌లో జరిగిన ట్రస్మా రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ కమిటీ సమావేశంలో ఆయనను నియమిస్తున్నట్లు ప్రకటించారు. మంచిర్యాల జిల్లాకు చెందిన కస్తూరి పద్మచరణ్ రాష్ట్ర అడ్వైజర్‌గా, అసోసియేషన్ ప్రెసిడెంట్‌గా యార్లగడ్డ బాలాజీ, వైస్ ప్రెసిడెంట్‌గా సురభి శరత్‌కుమార్ , ఆర్గనైజింగ్ సెక్రటరీలుగా అఖిలేందర్, రాంవేణు ఎన్నికయ్యారు.

నీటిని సంరక్షించుకోవడం అందరి బాధ్యత

జైపూర్, నవంబర్ 5: నీటిని సంరక్షించుకోవడం అందరి బాధ్యత అని భూగర్భజలశాఖ జిల్లా అధికారి లావణ్య అన్నారు. మంగళవారం మండలంలోని ఇందారం ప్రభుత్వ ఉన్నతపాఠశాలలో విద్యార్థులకు భూగర్భజలాల నిర్వహణపై అవగాహన కల్పించారు. వ్యాసరచన పోటీలు నిర్వహించి ప్రతిభ కనబర్చిన వారికి ప్రశంసా పత్రాలు అందించారు. ఈ కార్యక్రమంలో భూగర్భజల శాస్త్రవేత్త దివ్య, పాఠశాల ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయులు రమాదేవి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

నస్పూర్ మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడిగా కిషన్ ఎన్నిక

శ్రీరాంపూర్, నవంబర్ 5 : నస్పూర్ మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడిగా శ్రీరాంపూర్‌కు చెందిన రావి కిషన్‌కుమార్‌ను నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షుడు అమరవాది లక్ష్మీనారాయణ, కార్యదర్శి ముక్తా శ్రీనివాస్ ప్రకటించారు. నస్పూర్ మున్సిపల్ పట్టణ, మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడిగా నియమించినట్లు తెలిపారు. జిల్లా కార్యవర్గంలోకి నస్పూర్‌కు చెందిన గంప భూమయ్య, నవిలిపురి శంకరయ్యను నియమించినట్లు పేర్కొన్నారు.

రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీల్లో మహిళా జట్టు ప్రతిభ

శ్రీరాంపూర్, నవంబర్ 4 : ఈ నెల 4, 5న మహబూబాద్ జిల్లా రాచాల గ్రామంలో జరిగిన 68వ రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీల్లో బాలికల జట్టు తృతీయ స్థానం సాధించిందని జిల్లా కబడ్డీ ఆసోసియేషన్ అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్‌రావు, ప్రధాన కార్యదర్శి ఇసంపెల్లి రాంచందర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వీరిని డీఈవో, ఎస్‌జీఎఫ్ ఫణిరాజా, డీవైఎస్‌వో రాజువీర్, పీఈటీ, పీడీలు క్రీడాకారులను అభినందించారు.

క్రికెట్ టోర్నీ విజేత కోటపల్లి జట్టు

వేమనపల్లి, నవంబర్ 5 : మండలంలోని కేతనపల్లి యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన 5 మండలాల క్రికెట్ టోర్నమెంట్‌లో కోటపల్లి జట్టు విజేతగా నిలిచింది. మంగళవారం జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో కేతనపల్లి-కోటపల్లి జట్లు తలపడగా కోటపల్లి జట్టు విజేతగా నిలిచింది. ఈ కార్యక్రమానికి మాజీ జడ్పీటీసీ ఆర్. సంతోష్‌కుమార్ హాజరై విజేత జట్టుకు రూ. 20 వేల నగదు, షీల్డ్, రన్నర్ జట్టుకు రూ. 10 వేల నగదు అందించారు.

ఉత్సాహంగా జోనల్ స్థాయి చెస్ పోటీలు

మందమర్రి రూరల్, నవంబర్ 5 : స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నల్లుల శివ సౌజన్యంతో బురదగూడెం లిటిల్ ఫ్లవర్స్ పాఠశాలలో అండర్-14,17 జోనల్ స్థాయి చెస్ పోటీలు నిర్వహించారు.టోర్నమెంటును ఎస్జీఎఫ్ కార్యదర్శి సీహెచ్ ఫణిరాజ్,రాష్ట్ర చదరంగం అసోసియేషన్ ఉపాధ్యక్షుడు ఎండీ సిరాజ్ ఉర్ రహమాన్, ప్రారంభించారు.ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా నుంచి 80 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీ చైర్మన్ నల్లాల భాగ్యలక్ష్మి, నల్లుల శివ, నల్లుల శంకర్ ఆసిఫాబాద్ ఎస్జీఎఫ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ వెంకటేశ్, ఉమ్మడి జిల్లా చదరంగం అభివృద్ధి చైర్మన్ ఈగ కనకయ్య, పాఠశాల కరస్పాండెంట్ సిద్ధయ్య, చీఫ్ అర్బిటర్ కల్పన, ఆసిఫాబాద్ జిల్లా జాయింట్ సెక్రటరీ రవీందర్, ఆర్గనైజర్ శ్రీనివాస్, ప్రైవేట్, గవర్నమెంట్ స్కూల్ పీడీ, పీఈటీలు పాల్గొన్నారు.

బెల్లంపల్లి డివిజన్‌లో దేవాపూర్ రేంజ్‌ను విలీనం చేయాలి

బెల్లంపల్లి, నవంబర్ 5 : బెల్లంపల్లి అటవీ డివిజన్‌లో దేవాపూర్ అటవీ రేంజ్‌ను విలీనం చేయాలని ఎంసీపీఐ(యూ) జిల్లా కార్యదర్శి సబ్బని రాజేంద్రప్రసాద్, సహాయ కార్యదర్శి పసులేటి వెంకటేశ్ కోరారు. ఈ మేరకు మంగళవారం కలెక్టర్ కుమార్‌దీపక్, జిల్లా అటవీ వాఖ కన్జర్వేటర్ శాంతారం, జిల్లా అటవీ శాఖ కార్యాలయ సూపరింటెండెంట్ మల్లయ్యకు వేర్వేరుగా వినతిపత్రం సమర్పించారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతి

దండేపల్లి, నవంబర్ 5: మండలంలోని మేదరిపేట వద్ద మంగళవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో బోనాల మహేశ్(28) అక్కడికక్కడే మృతి చెందాడు. స్థానికులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం..లక్షెట్టిపేట మండలం హన్మంతుపల్లెకు చెందిన మహేశ్ బైక్‌పై అత్తగారి ఊరైన గుడిరేవుకు వస్తుండగా మేదరిపేట వద్ద ఎదురుగా వస్తున్న బైక్‌ను ఢీకొట్టడంతో అక్కడికక్కడే మృతిచెందాడు. మృతుడికి భార్య, ఇద్దరు పిల్లలున్నారు. ప్రమాద స్థలంలో పోలీసులు వివరాలు సేకరించారు.

బ్యాండ్ ఓనర్స్ అసోసియేషన్ ఎన్నిక

బెల్లంపల్లి, నవంబర్ 5 : జిల్లా బ్యాండ్ ఓనర్స్ అసోసియేషన్ కమిటీని మంగళవారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా మురళి, ఉపాధ్యక్షుడిగా సుధాకర్, ప్రధాన కార్యదర్శిగా తాజొద్దీన్, కోశాధికారిగా సర్వర్, సహాయ కార్యదర్శిగా శ్రీనివాస్, సాంస్కృతిక కార్యదర్శిగా రాజమౌళి, గౌరవ అధ్యక్షుడిగా యశ్వంత్‌రావు, సలహాదారులుగా పీర్ మహ్మద్, సలీం ఎన్నికయ్యారు.

శాశ్వత న్యాయస్థాన భవనం కోసం మౌన పోరాటం

మంచిర్యాల అర్బన్, నవంబర్ 5 : మంచిర్యాల జిలాల్లో శాశ్వత కోర్టు భవనాన్ని నిర్మించాలని, మంచిర్యాల ఎమ్మెల్యే పీఎస్సార్‌కు మంత్రి పదవిరావాలని కోరుతూ మంచిర్యాల బార్ అసోసియేషన్ అధ్యక్షుడు, ఫెడరేషన్ ఆఫ్ బార్ అసోసియేషన్ తెలంగాణ సంయుక్త కార్యదర్శి బండవరం జగన్ మంగళవారం జిల్లా కేంద్రంలోని ఐబీ చౌరస్తాలో హనుమాన్ ఆలయం (విగ్రహం) వద్ద హనుమాన్ చాలీసా, భగవద్గీత పారాయణంతో మౌన దీక్ష చేపట్టారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు, తదితరులు పాల్గొన్నారు.

IN THE COURT OF HON'BLE JUNIOR CIVIL JUDGE CUM JUDICIAL FIRST CLASS MAGISTRATE AT : SIRPUR
O.S.No. 139 OF 2024
Between:-
ALAM BIKSHAMAIAH AND OTHERS ...Plaintiffs
AND
THE TAHSILDAR AND OTHERS ...Defendants
To
All Concerned
Take notice that the above O.S is filed by the plaintiffs for declaration of the status of plaintiffs as the only legal heirs of the Late Alam Mangaiah, against the defendants and the case is posted to 22-11-2024 for appearance of any person having any claim or say in the above matter, fail to appear in the above said court on the above said day at 10-30 AM, In person or through Advocate, then the case will be decided as per law.
" BY ORDER OF THE COURT "
Sd/- G. GANAPATHI
ADVOCATE
C-42/B, Sirsilk Colony, Sirpur-Kaghaznagar. Cell: 94417 36527.

ఫోక్సో కోర్టు ప్రత్యేక ప్రాసిక్యూటర్‌గా రాంబావ్

జిల్లా జడ్జిని కలిసిన రాంబావ్

చెన్నూర్ టౌన్, నవంబర్ 5 : జిల్లాలో పిల్లలపై లైంగిక నేరాలకు వ్యతిరేకంగా (ఫోక్సో) కేసులను వేగవంతమైన విచారణ చేసేందుకు, ఏర్పాటు చేసిన ఫాస్ట్ ట్రాక్ ప్రత్యేక న్యాయస్థానానికి ప్రత్యేక ప్రాసిక్యూటర్‌గా చెన్నూర్ పట్టణానికి చెందిన ఏ.రాంబావ్ బాధ్యతలు చేపట్టారు. అనంతరం మంచిర్యాల జిల్లా జడ్జి బోయ శ్రీనివాసులను మర్యాద పూర్వకంగా కలిశారు. ఆయనకు బార్ అసోసియేషన్ సభ్యులు, న్యాయవాదులు అభినందనలు తెలిపారు.

ఎస్‌జీఎఫ్ క్రీడలో గురుకుల విద్యార్థుల ప్రతిభ

బెల్లంపల్లి, నవంబర్ 5 : ఎస్‌జీఎఫ్ క్రీడల్లో కాసిపేట గురుకుల బాలురు పాఠశాల విద్యార్థులు ప్రతిభ చూపి 21 మెడల్స్ సాధించినట్లు ప్రిన్సిపాల్ వీ.సంతోష్‌కుమార్ తెలిపారు. అండర్ 14, 17 విభాగం అథ్లెటిక్స్‌లో 17 మెడల్స్ సాధించినట్లు పేర్కొన్నారు. అండర్-19 విభాగంలో షాట్ పుట్, 200, 400 మీటర్ల విభాగాల్లో 4 మెడల్స్ కైవసం చేసుకున్నట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా మంగళవారం పాఠశాలలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో వీరిని ఉపాధ్యాయులు అభినందించారు.

దండారీ సంస్కృతిని భావితరాలకు అందించాలి

- ఆసిఫాబాద్ కలెక్టర్ వెంకటేశ్ ధోత్రే, ఎమ్మెల్యే కోవ లక్ష్మి

దండారీ చెక్కులను పంపిణీ చేస్తున్న కలెక్టర్ వెంకటేశ్ ధోత్రే, ఎమ్మెల్యే కోవ లక్ష్మి

ఆసిఫాబాద్ అంబేద్కర్‌చౌక్, నవంబర్ 5 : ఆదివాసీల దండారీ (గుస్సాడీ) సంస్కృతిని భావితరాలకు అందించాలని కలెక్టర్ వెంకటేశ్ ధోత్రే, ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవ లక్ష్మి అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్‌లో ఎస్పీ శ్రీనివాసరావు, జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారీ, కాగజ్ నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధా శుక్లాతో కలిసి దండారీ చెక్కులను పంపిణీ చేశారు. కలెక్టర్ మాట్లాడుతూ ఒక్కో దండారీకి ప్రభుత్వం రూ. 15 వేల చొప్పున అందిస్తుందన్నారు. ఆసిఫాబాద్ మండలంలో 22, తిర్యాణి మండలంలో 37, వాంకిడి మండలంలో 30, కాగజ్‌నగర్ మండలంలో 9, రెబ్బెన మండలంలో ఒకటి, సిర్పూర్- టీ మండలంలో ఒకటి, జైనూర్ మండలంలో 50, కెరమెరి మండలంలో 36, లింగాపూర్ మండలంలో 20, సిర్పూర్-యూ మండలంలో 41 చెక్కులు పంపిణీ చేసినట్లు తెలిపారు. గుస్సాడీ కళను ప్రపంచానికి పరిచయం చేసిన కనకరాజు అనారోగ్యంతో మృతి చెందడం బాధాకరమని విచారం వ్యక్తం చేశారు. జంగుబాయి, జోడేఘాట్, మార్లవాయి ప్రాంతాలను పర్యాటకంగా అభివృద్ధి చేసి జిల్లా యువతకు ఉపాధి కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. జోడేఘాట్ ప్రాంతం ఆధునీకరణకు పర్యాటక మంత్రిత్వ శాఖ రూ. 4.8 కోట్లు మంజూరు చేసిందని, త్వరలో పనులు చేపట్టి పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటామన్నారు.

దండారీ ఉత్సవాలు ముగింపు

కాసిపేట, నవంబర్ 5 : కాసిపేట మండలం సాలెగూడ మంగళవారం దండారీ ఉత్సవాల ముగింపు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ సంఘాల నాయకులు సిడం జైతు పటేల్, రాయిసిడం సోనేరావ్, పెందూర్ ప్రభాకర్, సిడం గణపతి, ఉయిక మోతీరాం, కుడ్మెత జల్లు, ఆదివాసీ గిరిజనులు పాల్గొన్నారు.

కర్జెల్లి రేంజ్‌లో నరికినవి చిన్నచెట్లే

- విజిలెన్స్ డీఎఫ్‌వో ముకుంద్ రెడ్డి

బండేపల్లి బీట్‌లో తనిఖీ విజిలెన్స్ డీఎఫ్‌వో

నరికిన చెట్లకు నంబర్లు

చింతలమానేపల్లి, నవంబర్ 5 : కర్జెల్లి రేంజ్ పరిధిలోని బండేపల్లి, దిందా బీట్లలో నరికిన టేకు, ఇతర చెట్లు కలపకు పనికి వచ్చేవి కావని, అవి చిన్న చెట్లేనని, వాటిని చేల చుట్టు కంచెల కోసం రైతులు నరికారని విజిలెన్స్ డీఎఫ్‌వో ముకుంద్ రెడ్డి అన్నారు. కర్జెల్లి రేంజ్ పరిధిలోని అడవిలో వందల చెట్లు నరికివేసి అక్రమ రవాణా చేస్తున్నారని ఎమ్మెల్యే పాల్వాయి హరీశ్‌బాబు ఆరోపించిన నేపథ్యంలో మంగళవారం విజిలెన్స్ డీఎఫ్‌వో ముకుంద్ రెడ్డి దిందా, బండేపల్లి బీట్లలో విచారణ చేపట్టారు. ఆయన బండేపల్లి అడవిలో తిరిగి నరికిన చెట్లను పరిశీలించారు. ఇంత పెద్ద మొత్తంలో చెట్లు నరికి వేతకు గురవుతున్నా అధికారులు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. అడవిని నరికిన వారిపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కలప అక్రమ రవాణాకు సహకరించిన అటవీశాఖ అధికారులపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ విషయమై పూర్తి నివేదిక ఉన్నతాధికారులకు అందజేస్తామని అన్నారు. విజిలెన్స్ డీఎఫ్‌వో విచారణ సమయంలో ఒక్క బండేపల్లి బీట్‌లోనే అటవీ శాఖ అధికారులు సుమారు వందల టేకు చెట్లు నరికినట్లుగా గుర్తించి నంబర్లు వేయడం గమనార్హం .

దీక్ష విరమించిన ఎమ్మెల్యే హరీశ్‌బాబు

- మంత్రి శ్రీధర్‌బాబు, పీసీసీఎఫ్ ఏలుసింగ్ మేరు హామీ

ఎమ్మెల్యే హరీశ్‌బాబుతో దీక్ష విరమింపజేస్తున్న ఎంపీ గోడం నాగేశ్

సిర్పూర్(టీ), నవంబర్ 5 : రైతులపై అటవీ అధికారుల దౌర్జన్యాలను నిరసిస్తూ మండలకేంద్రంలోని సిర్పూర్(టీ) అటవీ శాఖ రేంజ్ కార్యాలయం ఎదుట రెండు రోజుల నుంచి ఎమ్మెల్యే పాల్వాయి హరీశ్‌బాబు చేపట్టిన ఆమరణ నిరాహార దీక్షను రాష్ట్ర మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్‌బాబు, పీసీసీఎఫ్ ఏలుసింగ్ మేరు ఇచ్చిన హామీతో మంగళవారం విరమించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాల్వాయి హరీశ్‌బాబుకు అదిలాబాద్ ఎంపీ గోడం నాగేశ్ నిమ్మరసం ఇచ్చి దీక్షను విరమింపజేశారు. ఆనంతరం ఎంపీ నాగేశ్ మాట్లాడుతూ రైతులపై అటవీ అధికారులు అత్యుత్సాహం ప్రదర్శిస్తే వారిపై చర్యలు ఉంటాయన్నారు. అటవీ అధికారులపై రైతులు తిరగబడితే అధికారులు గ్రామాల్లో తిరగలేని పరిస్థితి వస్తుందన్నారు. ఆనంతరం ఎమ్మెల్యే పాల్వాయి హరీశ్‌బాబు మాట్లాడుతూ సిర్పూర్(టీ) నియోజకవర్గ రైతుల జోలికి వస్తే ఎంతటి వారినైన వదిలే ప్రసక్తే లేదనీ అధికారులను హెచ్చరించారు.తన దీక్ష ఫలితంగా జిల్లాలో రెండు రోజులుగా పీసీసీఎఫ్ ఏలుసింగ్ మేరు ఆసిఫాబాద్, కాగజ్‌నగర్ డివిజన్‌లో విచారణ చేపట్టారని తెలిపారు. దీక్ష శిబిరం వద్ద కాగజ్‌నగర్ డీఎస్పీ రామాంజన్ ఆధ్వర్యంలో బందోబస్తు నిర్వహించారు. ఎమ్మెల్యేతో పాటు బీజేపీ నాయకులు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

హెచ్ఎం, వార్డెన్లపై చర్యలు తీసుకోవాలి : ఎస్ఎఫ్ఐ

చికిత్స పొందుతున్న వారితో మాట్లాడుతున్న నాయకులు

వాంకిడి, నవంబర్ 5 : ఆశ్రమ పాఠశాలలో విద్యార్థినుల ఫుడ్ పాయిజన్‌కు కారణమైన హెచ్ఎం, వార్డెన్ల పై చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి సాయికృష్ణ డిమాండ్ చేశారు. విద్యార్థి సంఘాల నాయకులతో కలిసి మంగళవారం స్థానిక ప్రభుత్వ దవాఖానలో చికిత్స పొందుతున్న విద్యార్థినులను పరామర్శించారు. ఆశ్రమ ఫుడ్ పాయిజన్ అయ్యే 60 మంది విద్యార్థినులు దవాఖానలో బాధపడుతున్న అధికారులు పెట్టినట్లు వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. వారమవుతున్నా ఫుడ్ పాయిజన్ కారణాలను నేటికీ వెల్లడించకపోవడం అధికారుల పనితీరు నిదర్శనమని ఆగ్రహించారు. ఇప్పటికైనా స్పందించి దీనికి కారణమైన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

గురుకులంలో ఇద్దరు విద్యార్థులకు తీవ్ర అస్వస్థత

చెన్నూర్, నవంబర్ 5: చెన్నూర్‌లోని మహాత్మా జ్యోతిబాపూలే బాలుర గురుకుల పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న అకాశ్, అరుణ్ రెండు రోజుల నుంచి జర్వంతో బాధపడుతున్నారు. మంగళవారం తీవ్ర అస్వస్థతకు గురికావడంతో ప్రభుత్వ దవాఖానకు తరలించారు. ప్రస్తుతం చికిత్స పొందుతున్నారు.

ఆర్కే న్యూటెక్ గనిని సందర్శించిన ఫైవ్ స్టార్ రేటింగ్ కమిటీ

గని ఆవరణలో మొక్కలు నాటుతున్న కమిటీ సభ్యులు

శ్రీరాంపూర్, నవంబర్ 5 : శ్రీరాంపూర్ ఏరియా ఆర్కే న్యూటెక్ గనిని ఫైవ్ స్టార్ రేటింగ్ కమిటీ సభ్యులు డీవీ సుబ్రహ్మణ్యం(ఓఎస్‌డీ, సీసీవో రీజినల్ ఆఫీస్ కొత్తగూడెం), అవినాష్ శుక్ల (చీఫ్ మేనేజర్, సీసీఓ బిలాస్‌పూర్), డాక్టర్ అజయ్‌కుమార్ (అసిస్టెంట్ ప్రొఫేసర్, నిట్ వరంగల్), రీజియన్ జీఎం సేఫ్టీ రఘుకుమార్, శేషుబాబు(ఎస్ఈ, ఎస్ఎంఎంసీ, సీపీ ఆండ్‌పీ), జీ శ్రీనివాస్ (తాడిచర్ల ఓసీపీ మేనేజర్)మంగళవారం సందర్శించారు. అధికారులకు బైక్ ర్యాలీ, మహిళా ఉద్యోగుల బతుకమ్మ ఆటలు, పీరీలు, స్కాట్స్ అండ్ గైడ్స్ కవాతు, కళాకారుల (అసిస్టెంట్ ప్రదర్శనలతో స్వాగతం పలికారు. గనిపై ఏర్పాటు చేసిన సేఫ్టీ స్టాల్, ఫైవ్ స్టార్ చిహ్నాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ బ్రాంచ్ కార్యదర్శి ఎస్‌కే బాజీసైదా, అధికారుల సంఘం అధ్యక్షుడు వెంకటేశ్వర్‌రెడ్డి, ఎజీఎం మురళీధర్, ఇందారం ఓసీపీ పీఓ వెంఖటేశ్వర్‌రెడ్డి, వివిధ విభాగాల అధికారులు పాల్గొన్నారు.

పేద విద్యార్థినికి ఆర్థిక సాయం

ఆసిఫాబాద్ అంబేద్కర్‌చౌక్, నవంబర్ 5: మంచిర్యాల జిల్లా కన్నెపల్లి మండలం రెబ్బెనకు చెందిన శిరీష నీట్‌లో జాతీయ స్థాయిలో ర్యాంకు సాధించి భూపాల పల్లి జిల్లా లోని ప్రభుత్వ మెడికల్ కళాశాలలో సీటు సాధించింది శిరీష తల్లిదండ్రులు పెంటయ్య, లక్ష్మి దినసరి కూలీలు. తుడుం దెబ్బ రాష్ట్ర అధ్యక్షుడు బుర్స పోచయ్య ఎస్ఐ రామారావుకి తెలిపారు. అమెరికాలోని తన మిత్రులు దుర్గ రాజ్ కుమార్, లోకేశ్వర్ సహాయంతో ఎస్ఐ సమకూర్చిన రూ.25 వేలను మంగళవారం జిల్లా ఎస్పీ డీవీ శ్రీనివాస్ రావు చేతుల మీదుగా విద్యార్థినికి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ రామారావు, కొలవార్ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కృష్ణయ్యా, తుడుం దెబ్బ రాష్ట్ర అధ్యక్షుడు బర్స పోచయ్య ఉన్నారు.

ఎఫ్ఎల్ ఎన్‌పై శిక్షణ

నమస్తే నెట్‌వర్క్, నవంబర్ 5 : కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా విద్యాశాఖ, రూం టూ రీడ్ ఇండియా ట్రస్ట్ సౌజన్యంతో అన్ని మండలాల విద్యాశాఖ అధికారుల ఆధ్వర్యంలో ఫండమెంటల్ లిటరసీ అండ్ న్యూమరసి(ఎఫ్ఎల్ఎన్) అనే అంశంపై ఉపాధ్యాయులకు శిక్షణ ఇచ్చారు.

రౌడీ షీటర్ పై పీడీ యాక్టు

మంచిర్యాల అర్బన్, అక్టోబర్ 5: రౌడీ షీటర్ కుంట శ్రీనివాస్ పై మంగళవారం పోలీసులు పీడీ యాక్టు నమోదు చేశారు. ఆదిలాబాద్ జైలులో ఉన్న నిందితుడికి మంచిర్యాల సీఐ ప్రమోద్ రావు పీడీ యాక్టు ఉత్తర్వులను అందజేశారు.

పేకాటరాయుళ్లపై కేసు

తాండూర్, నవంబర్ 5 : పేకాట ఆడుతున్న